



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక : 88 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ సోమవారం 05 జనవరి 2026


# 'నామినేటెడ్' పోస్ట్‌ల జాతర

## - రెండేళ్ల నిరీక్షణకు శుభం కార్డు

అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్/హైదరాబాద్: తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త ఏడాది సరికొత్త సందడిని మోసుకొస్తోంది. ప్రభుత్వం ఏర్పాటై రెండు ఏళ్లు గడుస్తున్న తరుణంలో, నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్న ఆశావాహుల నిరీక్షణకు తెరపడనుంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ కార్పొరేషన్లు, బోర్డులు, కమిటీల్లో ఖాళీగా ఉన్న వందలాది పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం క్లియరెన్స్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ 'నామినేటెడ్ జాతర'తో ద్వితీయ శ్రేణి నాయకత్వంలో నూతనోత్సాహం నింపడమే లక్ష్యంగా అడుగులు పడుతున్నాయి. నిరీక్షణకు లభించనున్న ప్రతిఫలం గత ఎన్నికల సమయంలోనూ, ఆ తర్వాత పార్టీ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన నాయకులు చాలా కాలంగా పదవుల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొత్తలో పాలనపై దృష్టి సారించడం, ఆపై ఆర్థిక సమీకరణల వల్ల నామినేటెడ్ పోస్టుల భర్తీ ఆలస్యమవుతూ వచ్చింది. అయితే, నూతన సంవత్సర కానుకగా ఈ పెండింగ్ ఫైళ్లకు మోక్షం కల్పించాలని అధిష్టానం నిర్ణయించింది.

3



# భారతదేశం క్రీడా రంగంలో సరికొత్త శిఖరాలను అధిరోహించే దిశగా అడుగులు వేస్తోంది



భారతదేశం క్రీడా రంగంలో సరికొత్త శిఖరాలను అధిరోహించే దిశగా అడుగులు వేస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న ఆయన.. క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత్ భవిష్యత్తులో చేపట్టబోయే మెగా స్పోర్ట్స్ ఈవెంట్ల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 2036 ఒలింపిక్స్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడమే లక్ష్యంగా భారత్ ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని వెల్లడించారు. ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్ హక్కులను దక్కించుకోవడానికి ఎక్కడా రాజీపడకుండా కృషి చేస్తున్నామన్నారు. అలాగే, 2030 కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్‌లోనే జరగనున్నాయని మోదీ స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో భారత్ తన సత్తాను చాటుతోందని, గత దశాబ్ద కాలంలో అండర్-17 ఫిఫా వరల్డ్ కప్, హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్లతో సహా 20కి పైగా అంతర్జాతీయ ఈవెంట్లను మన దేశం విజయవంతంగా నిర్వహించిందని గుర్తు చేశారు. వాలీబాల్ క్రీడ గొప్పతనాన్ని వివరిస్తూ.. ఇది కేవలం ఆట మాత్రమే కాదని, సహకారం, సమతుల్యత (బ్యాలెన్స్)తో కూడిన ప్రక్రియ అని మోదీ అభివర్ణించారు. బంతిని కింద పడకుండా గాలిలోనే ఉంచేందుకు చేసే ప్రయత్నంలో క్రీడాకారుల పట్టుదల కనిపిస్తుందన్నారు. 'టీమ్ ఫస్ట్' అనే నినాదంతో ప్రతి క్రీడాకారుడు జట్టు విజయం కోసమే ఆడాలని సూచించారు. వ్యక్తిగత నైపుణ్యాలు వేరైనా, సమష్టి కృషితోనే విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. జనవరి 4 నుంచి 11 వరకు జరగనున్న ఈ 72వ జాతీయ వాలీబాల్ టోర్నీలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, సంస్థల నుంచి 58 జట్లు పాల్గొంటున్నాయి. సుమారు 1,000 మందికి పైగా క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ టోర్నీ ద్వారా భారతీయ వాలీబాల్‌లో ఉన్న అత్యుత్తమ ప్రమాణాలు, క్రీడాస్ఫూర్తి వెలుగులోకి వస్తాయని నిర్వాహకులు ఆశిస్తున్నారు.

# బంగారు తెలంగాణను భ్రష్టు పట్టించారు:



**-కేటీఆర్‌వి అహంకారపూరిత వ్యాఖ్యలన్న టీపీసీసీ అధ్యక్షుడు -బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉందని వెల్లడి -8న గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశం**

బీఆర్ఎస్ నాయకత్వంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బంగారు తెలంగాణను బీఆర్ఎస్ నేతలు భ్రష్టు పట్టించారని, కేటీఆర్ అహంకారం పరాకాష్టకు చేరిందని దుయ్యబట్టారు. నిరుద్యోగుల ఉసురు తగలడం వల్లే ఆ పార్టీకి ఈ దుస్థితి వచ్చిందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేసిందని, ఇది తమ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనమని మహేశ్‌గౌడ్ పేర్కొన్నారు. రెండేళ్ల ప్రజా పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తోందని, అందుకే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారని తెలిపారు. ప్రాజెక్టుల్లో జరిగిన అవినీతి బయటపడుతుందనే భయంతోనే బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ నుంచి పారిపోయారని, ఆ విషయాలను పక్కదారి పట్టించేందుకే కేటీఆర్ చౌకబారు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈనెల 8న గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు మహేశ్‌గౌడ్ వెల్లడించారు. తన అధ్యక్షతన జరిగే ఈ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ కార్యవర్గం, డీసీసీ అధ్యక్షులు పాల్గొంటారని తెలిపారు. ఈ మేరకు ఆదివారం డీసీసీ అధ్యక్షులు, టీపీసీసీ ఉపాధ్యక్షులతో నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో ఆయన వివరాలు వెల్లడించారు

# తెలంగాణ ప్రయోజనాలకు భిన్నంగా తాను ఎప్పటికీ వ్యవహరించను

## -తనకు సొంత ప్రాంత ప్రయోజనాల తర్వాతనే పార్టీ అని పేర్కొన్న రేవంత్ రెడ్డి

గోదావరిఉబనకచర్ల ప్రాజెక్టు అంశంపై ప్రతిపక్షలు చేస్తున్న ఆరోపణలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభ వేదికగా ఘాటుగా సమాధానమిచ్చారు. తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా తాను ఎప్పటికీ వ్యవహరించనని స్పష్టం చేస్తూ, గత పాలకుల నిర్ణయాలే నేటి వివాదాలకు కారణమని వివరించారు. నీళ్లు ఉ నిజాలు అనే అంశంపై శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చలో సీఎం రేవంత్ రెడ్డి గోదావరి జలాలు, బనకచర్ల ప్రాజెక్టు, కృష్ణా జలాల పంపకాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.



గోదావరిలో మిగులు జలాలు ఉన్నాయని, వాటిని వినియోగించుకోవాలంటూ 2016లోనే జల్‌శక్తిశాఖ సమావేశంలో అప్పటి సీఎం కేసీఆర్ మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ చెప్పిన మాటలతోనే చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్టు ఆలోచన చేశారని పేర్కొన్నారు. కేంద్ర జల్‌శక్తిశాఖ నిర్వహించిన సమావేశాలకు కేసీఆర్ రెండు సార్లు హాజరయ్యారని గుర్తుచేశారు. కృష్ణా జలాల పంపకాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలకు కేసీఆర్ అంగీకరించి, ట్రైబ్యునల్ తుది తీర్పు వచ్చే వరకూ అదే కొనసాగిస్తామని సంతకం చేశారన్నారు. 2020లో వాటా పెంచుకునే అవకాశం వచ్చినా అప్పటి ప్రభుత్వం ఉపయోగించుకోలేదని విమర్శించారు.

నాకు నా ప్రాంతమే ముఖ్యం. ఆ తర్వాతనే పార్టీ. అందుకే అప్పట్లో బయటకు వచ్చా. సీఎం కుర్చీలో కూర్చొని తెలంగాణకు అన్యాయం జరిగేలా నేను ఎప్పుడూ ప్రవర్తించను" అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఆపించిన చరిత్ర తమదేనని తెలిపారు. ఆ పనులు నిలిపివేస్తేనే చర్చలకు వస్తామని స్పష్టమైన షరతు పెట్టామని చెప్పారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిజంగా ఆగిందో లేదో నిజనిర్ధారణ కమిటీ ద్వారా విచారణ చేయించుకోవచ్చని సవాల్ విసిరారు. "చచ్చినా.. బతికినా.. తెలంగాణ కోసమే. ఇదే నా కమిట్‌మెంట్. దేవుడి మీద ప్రమాణం చేసి చెబుతున్నా.. తెలంగాణకు అన్యాయం జరగనివ్వను" అని సభలో సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టంగా ప్రకటించారు.

# హరీశ్ రావును మరోసారి టార్గెట్ చేసిన కవిత

## -మాజీ మంత్రి హరీశ్ రావుపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శల

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ నేత హరీశ్ రావుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సూర్యాపేటలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అసెంబ్లీ బహిష్కరణ నిర్ణయంపై హరీశ్ రావును లక్ష్యంగా చేసుకున్నారు. వ్యక్తిగతంగా హరీశ్ రావును ఒక మాట అన్నందుకే అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తారా అని కవిత ప్రశ్నించారు. "ఆ అంశంపై వాకౌట్ చేసి, మళ్లీ సభకు రావొచ్చు కదా? బీఆర్ఎస్‌లో హరీశ్ ఓ గ్రూపును తయారు చేస్తున్నారు. బయట సభలు పెడుతూ చట్టసభల్లో మాట్లాడే అవకాశాన్ని వదులుకోవడం సరైంది కాదు" అని ఆమె వ్యాఖ్యానించారు. హరీశ్ ధనదాహం కోసమే జూరాల నుంచి శ్రీశైలానికి ప్రాజెక్టును మార్చారని, ఆయన నిర్ణయాలతో సాగునీటి ప్రాజెక్టులకు తీవ్ర నష్టం జరిగిందని ఆరోపించారు. అదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా కవిత విమర్శలు చేశారు. ప్రతిపక్షం లేని సభలో కృష్ణా జలాలపై ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందన్నారు. గత ప్రభుత్వాన్ని నిందించడంపై ఉన్న శ్రద్ధ, కృష్ణా నీటి వాటాలపై చర్చ జరపడంలో లేదని విమర్శించారు. తెలంగాణకు చిత్తశుద్ధి ఉంటే కర్ణాటక చేపడుతున్న అప్పర్ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదాను రద్దు చేయాలని, ఆల్మట్టి డ్యాం ఎత్తు తగ్గించాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని కవిత డిమాండ్ చేశారు. రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నా నీటి సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదని ఆమె ప్రశ్నించారు.



# లారీ ఢీకొని ఇద్దరు విద్యార్థులు దుర్మరణం





అక్షరవిజేత,యాదాద్రి భువనగిరి ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలంలోని నర్సాపురం గ్రామం సమీపంలో ఆదివారం రోజు ఉదయం చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. కాలేజీకి వెళ్లే క్రమంలో పల్సర్ బైక్‌పై భువనగిరి వైపు వెళు తుండగా వలిగొండ ప్రధాన రహదారిపై లారీ ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన జరిగింది.మృతులు మోత్కూరు మండలం దాచారం గ్రామానికి చెందిన బోళ్ల దీక్షిత్ (తండ్రి: లేట్ బోళ్ల సంపత్) మరియు దత్తప్పగూడెం గ్రామానికి చెందిన కుక్కల సాయికుమార్ (తండ్రి: కుక్కల యాదగిరి)గా పోలీసులు గుర్తించారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఇద్దరూ స్పాట్లోనే ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.ఘటన స్థలానికి సమాచారం అందుకున్న వెంటనే బంధువులు, గ్రామస్తులు చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. ఇరు కుటుంబాల్లోనూ ఒక్కగానొక్క కొడుకులే కావడంతో వారి మృతి కుటుంబాలను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. తల్లిదండ్రుల ఆర్తనాదాలు అక్కడున్నవారిని కలచివేశాయి.ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ప్రమాదం వలిగొండ ప్రధాన రహదారిపై వాహనాల వేగ నియంత్రణ, భద్రతపై మరోసారి ప్రశ్నలు లేపుతోంది.దీంతో వివిధ గ్రామాలు విషాద ఛాయలతో అల్మకున్నాయి.

# గొల్లపల్లి-చీర్కపల్లి రిజర్వాయర్ ప్రజా అభిప్రాయం సేకరించి నిర్ణయించాలి

**.సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్ డిమాండ్**









అక్షర విజేత:ఏదులసిపిఎం వనపర్తి జిల్లా కమిటీ బృందం ఏదుల మండలం గొల్లపల్లి- చీర్క పల్లి రిజర్వాయర్ నిర్మాణం చేయాలని ప్రభుత్వాలు ఆలోచన చేస్తున్న క్రమంలో మూడు గ్రామాల ప్రజల అభిప్రాయం ప్రజాప్రతినిధుల అభిప్రాయం తెలుసుకోవడం కోసం సిపిఎం వనపర్తి జిల్లా బృందం చీర్కపల్లి, గొల్లపల్లి, చెన్నారం, ఏదుల రిజర్వాయర్ ప్రాంతాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతుల పథకంలో భాగంగా ఏదుల రిజర్వాయర్కు లింకుగా చీర్కపల్లి -గొల్లపల్లి రిజర్వాయర్ ను నిర్మించాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం మూడు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి నూటికి 90 శాతం జనాభా అభిప్రాయం సేకరించి 90% మెజార్టీ ప్రజల అభిప్రాయం పరిగణంలో తీసుకొని రిజర్వాయర్ నిర్మాణం అంశంలో నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ప్రజల అభిప్రాయానికి భిన్నంగా ఉంటే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ప్రజాభిప్రాయమురికి రిజర్వాయర్ అంశంలో నిర్ణయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి బాల్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పరమేశ్వర చారి, నాయకులు మండ్ల బాలస్వామి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘాన్న అభయస్తం ద్వారా చనిపోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం



అక్షర విజేత:ఏదులఏదుల మండలం చెన్నారం గ్రామంకండే శేకుశీతలమ్మ 80 సంవత్సరాలు ఆరోగ్యం బాగాలేక చనిపోవడం జరిగింది ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బందెల శ్రీనివాస్ రెడ్డి ముద్దం శ్రీకాంత్ రెడ్డి గారు ఉమ్మడి మండలాల ఇంచార్జ్ మంద సత్యశీల రెడ్డి గారికిలితెలియజేశారు ఆయనఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డిఅభయస్తం ద్వారా చనిపోయినకండే షేకుశీతలమ్మ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందికార్యక్రమంలోముద్దం శ్రీకాంత్ రెడ్డి బంకల శాంతయ్య కిల్లే బిరయ్య జంగం రాములు బందెల రవీందర్ రెడ్డి బంకల గిరిబాబు ఆవుల పవన్ డొల్ రాముకోడిగంటి రామచందర్, ఏదుల మండలశీ టిపిసిసి సోషల్ మీడియా ఇంచార్జ్ పాల్గొన్నారు

## వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘాన్న అభయస్తం ద్వారా చనిపోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం



అక్షర విజేత:ఏదులఏదుల మండలం గొల్లపల్లి గ్రామంలివీరఫాగ బంగారయ్య o/ట చిన్న బాలయ్య40సంవత్సరాలు ఆరోగ్యం బాగాలేక చనిపోవడం జరిగింది ఇట్టి విషయాన్ని గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పచ్ పొడల సంతోషమ్మ ఉప సర్పంచ్ ఎం రసిద్ ఉమ్మడి మండలాల ఇంచార్జ్ మంద సత్యశీల రెడ్డిగారికిలితెలియజేశారుఆయనఎమ్మెల్యే తూడి మేఘరెడ్డిఅభయస్తంద్వారాచనిపోయినవిరపగాబంగారయ్యకుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందికార్యక్రమంలోలిగ్రామ సర్పంచ్ పొడల సతోషమ్మ గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులుకోడిగంటి రామచందర్, ఏదుల మండలశీ టిపిసిసి సోషల్ మీడియా ఇంచార్జ్ పాల్గొన్నారు

# ఉరి వేసుకుని వ్యక్తి మృతి



అక్షర విజేత :ఏదులవనపర్తి జిల్లా ఏదుల మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో వీరపాగ బంగారయ్య(50) అనే వ్యక్తి ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం 12 గంటల సమయంలో వెలుగు చూసింది. భార్య వీరపాగ రేణుక(38) తెలిపిన వివరాల ప్రకారం రేవల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన వీరపాగ బంగారయ్యతో వివాహం జరిగిందని. వారికి నలుగురు కుమార్తెలు అలాగే ఒక కుమారుడు ఉన్నారని తెలిపింది. ఆమె భర్త బంగారయ్య మద్యానికి బానిసై, ప్రతిరోజు మద్యం సేవిస్తూ, తనతో గొడవ పడుతూ కొట్టేవాడని తెలిపింది. గత 15 సంవత్సరాలుగా తన భర్త పిల్లలతో కలిసి హైదరాబాదులో కూలి పనులు చేస్తూ నివసిస్తున్నామని పేర్కొంది. గత నెల 10/12/2025 రోజు బంగారయ్య మద్యం మత్తులో వచ్చి ఆమెతో గొడవ పడి కొట్టిన తర్వాత గొల్లపల్లి గ్రామానికి వెళ్లి అక్కడే ఉండసాగాడని ఆమె తెలిపారు. శనివారం సుమారు 12 గంటల సమయంలో వీరపాగ బంగరయ్య జీవితం మీద విరక్తి చెంది తన ఇంట్లో ఉరి వేసుకొని చనిపోయాడు. భార్య వీరపాగ రేణుక ఫిర్యాదు మేరకు రేవల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేయించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రేవల్లి ఎస్ఐ రజిత తెలిపారు

## సీఎం కప్ పోటీల నిర్వహణపై నిర్మల్ ఖానాపూర్ ఎమ్మెల్యేలతో డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి సమావేశం....



అక్షరవిజేత మామడ: నిర్మల్ జిల్లాలో నిర్వహించనున్న రెండవ సీఎం కప్ పోటీలు-2026 లకు సంబంధించి, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి బి. శ్రీకాంత్ రెడ్డి ఆదివారం నిర్మల్, ఖానాపూర్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, వెడ్మ బొజ్జు పటేల్ లను వారి వారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలలో కలిసి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీఎం కప్ పోటీల నిర్వహణ ఏర్పాట్లను ఎమ్మెల్యేలు, డివైఎస్ఓ ను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేలు..సీఎం కప్ పోటీలలో భాగంగా నిర్వహించే టార్చ్ ర్యాలీ, క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సీఎం కప్ పోటీల నిర్వహణకు సంబంధించి వివరాలను డివైఎస్ఓ, ఎమ్మెల్యేలకు వివరించారు. ఎమ్మెల్యేలను కలిసిన వారిలో డివైఎస్ఓతో పాటు, ఎస్ఎఫ్ జి సెక్రటరీ రవీందర్ గౌడ్,వ్యాయామ ఉపాధ్యాయులు భోజన్న, ఇమ్రాన్, పోశెట్టి ఉన్నారు.

## మహిళా భద్రతే పటిష్ట బలన్ పూర్‌లో అవగాహన సదస్సు.




అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి:ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రానికి చెందిన బలన్‌పూర్ గ్రామంలో మహిళా భద్రతపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా రక్షణ పోలీస్ శిల్ప మాట్లాడుతూ, మహిళల రక్షణకు పోలీసులు ఎప్పుడూ నిరంతరం సిద్ధంగా ఉంటారని తెలిపారు. మహిళలు ఎదుర్కొనే సమస్యలపై భయపడకుండా ధైర్యంగా స్పందించాలని, ఆపద సమయంలో వెంటనే పోలీసుల సహాయం తీసుకోవాలని సూచించారు. ఏ చిన్న ఇబ్బంది ఎదురైనప్పటికీ ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా మహిళల్లో భద్రతపై నమ్మకం పెరుగుతుందని, సమాజంలో మహిళల ఆత్మవిశ్వాసం మరింత బలపడుతుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నాయకులు కుటీల రాజకీయాలు మానుకోండి..

***బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి.మర్కూక్ మండల పోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్***

అక్షర విజేత గజ్వేల్ :కాంగ్రెస్ నాయకులు కుటీల రాజకీయాలు మానుకోవాలని,మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌజ్ ముట్టడి తగదు అని బీఆర్ఎస్ పార్టీ మర్కూక్ మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు తుమ్మల కనకయ్య,ముదిరాజ్ హితవు పలికారు.మర్కూక్ మండల కేంద్రం లో బీఆర్ఎస్ నాయకులతో కలసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు, ఆంక్ష రెడ్డి, ఉన్నప్పటి అభివృద్ధి ,మాజీ సిఎం కెసిఆర్ చేసిన అభివృద్ధి కనబడత లేదా అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని ఏద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజాపాలన అందిస్తామని రాబందుల పాలన చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా పాలనలో తులం బంగారం ఎక్కడ. నాలుగువేల రూపాయలు పెన్షన్లు ఎక్కడ ప్రతి ఆడబిడ్డకు 2500 పింఛన్ ఎక్కడ పింఛన్ ఎక్కడ, రైతులకు యూరియా అందియలేక పోతున్నారఅని విమర్శించారు. తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి వ్యవసాయ క్షేత్రం వద్దకు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ప్లకార్డులతో నిరసన తెలపడం పోలీసుల వైఫల్యమేనన్నారు.అనంతరం బీఆర్ఎస్ అధినేత మాజీ కెసిఆర్ ఫాం హౌజ్ ముందు నిసన చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మర్కుక్ పోలీసు స్టేషన్లలో బీఆర్ఎస్ నాయకులు పిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ , మర్కుక్ సర్పంచ్ బుల్లె రాణి మల్లేశం, మాజీ సర్పంచుల అచ్చంగారి భాస్కర్, మాధవి రాజిరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యకల కనకయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంతోష్ రెడ్డి, మొర్సు కర్ణాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పాములపర్తి కర్ణాకర్,నరేష్,శ్రీకాంత్, కుమార్, సుధాకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సోయా, మొక్కజొన్న కొనుగోలుకు డిమాండ్.

**-ఆదిలాబాద్ కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయాలి రైతుల పిలుపు.**



అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి:ఆదిలాబాద్ జిల్లాబజార్ హత్నూర్ మండల కేంద్రంలోని రైతుల సమస్యల పరిష్కారానికి నిర్వహించనున్న కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని బజార్ హత్నూర్ మండల రైతులు పిలుపునిచ్చారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కలెక్టరేట్ ముట్టడికి రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ముఖ్యంగా రైతులు పండించిన సోయా, మొక్కజొన్న పంటలను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.బజార్ హత్నూర్ మండలానికి చెందిన అన్ని పార్టీల రైతులు ఏకతాటిపైకి వచ్చి ఈ ఉద్యమంలో పాల్గొనాలని, తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువజన సంఘం అధ్యక్షులు డుబ్బుల చంద్రశేఖర్ మాట్లాడుతూ, కలెక్టరేట్ ముట్టడికి అఖిల పక్ష రైతులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఎన్కే పల్లి పంచాయతీ పాలకవర్గాన్ని సన్మానించి అభినందించిన మాజీ ఎమ్మెల్యే



అక్షరవిజేత,రాయికోడ్:ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి విజయం సాధించిన సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం ఎన్కే పల్లి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులను ఆదివారం బిఆర్ఎస్ పార్టీ రాయికోడ్ మండల అధ్యక్షుడు చేవెళ్ల విఠల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సత్కారంలో పాల్గొన అందోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చంటిక్రాంతికిరణ్ వారిని ఘనంగా సన్మానించి అభినందించారు,ఈ సందర్భంగా చంటిక్రాంతికిరణ్ మాట్లాడుతూ అందరి సమన్వయంతో గ్రామాభివృద్ధికి పాటుపడుతూ ఉండాలని కోరుకుంటూ అందరూ ఎల్లప్పుడూ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడితే తగిన సమయంలో గుర్తింపు లభిస్తుందన్నారు

# నార్నూర్ షరీఫ్ దర్గాలో సందల్ - ఉర్సు ఉత్సవాలు

అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్:కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లోని నార్నూర్ షరీఫ్ మండల కేంద్రంలోనిహజ్రత్ సాహదుల్లా హుస్సేనీ దర్గా సోమవారం సాయంత్రం సందల్ ఉర్స్ ఉత్సవాలను ఘనంగా నిర్వ హించనున్నట్లు దర్గా షరీఫ్ సదర్ ఇంతియాజ్ ఖాన్ తెలిపారు. 1990 నుంచి నిర్వహించే ఈ సందల్-ఉర్స్ కార్యక్రమంలో మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల ప్రజలతో సహా తెలంగాణలోని హైదరాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారన్నారు. సందల్ ఉత్సవ ర్యాలీ మగ రిబ్ అనంతరం మండల కేంద్రంలోని ఇంతియాజ్ ఖాన్ సాబ్ ఇంటి నుంచి గుర్రంపై ప్రారంభమై వీదులగుండా దర్గా షరీఫ్నకు చేరుతుందన్నారు. హజరత్ సయ్యద్ సాదుల హుస్సేనీ బాబా బాబ నవాజ్ మధర్ పై హజరత్ సయ్యద్ మొయినుద్దీన్ బాబా చేతుల మీదుగా చాదర్ సమర్పణ అనంతరం ఆనంతరం సామూహిక ప్రార్థలను చేస్తామన్నారు. రాత్రి పూట మహారాష్ట్రకు చెందిన కళాకారుల కవ్వాలీ కార్య క్రమం ఉంటుందన్నారు. ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.





# నిరుపేద కుటుంబానికి వైద్య సాయం కోసం 4 లక్షల ఎల్ఓసి అందజేత.

అక్షర విజేత: చిగురుమామిడి : కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన చెరుకు వంశీ (18) అనే యువకుడు గత కొంతకాలంగా మూత్ర పిండాల వ్యాధితో బాధ పడుతున్నాడు. రెండు కిడ్నీలు పూర్తిగా పని చేయక పోవడం వల్ల కిడ్నీ మార్పిడి చేయాల్సిన అవసరం ఉంది. తన తల్లి కిడ్నీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న ఆపరేషన్ కు డబ్బులు ఇబ్బందిగా ఉండడంతో ప్రభుత్వ సహాయం కోసం స్థానిక కాంగ్రెస్ నాయకులను కలిశారు. స్థానిక నాయకులు చొరవ చూపి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని సంప్రదించగా. మంత్రి సహకారంతో బాధిత కుటుంబానికి వైద్య చికిత్స కోసం 4లక్షల రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేయించి మంజూరు పత్రాన్ని అందజేశారు. నాలుగు లక్షల ఎల్ఓసి అందజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ చెరుకు రాజు వారి కుటుంబ సభ్యులు మంత్రి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిటమల్ల రవీందర్ తో పాటు బుర్ర శ్రీనివాస్ గౌడ్, పోతర్ల శివాంజనేయులు, సిరవేణి సంపత్, గుజ్జుల రాజు, పెనుకుల సంపత్,బెజ్జంకి జాక్స్ కుమార్, కక్కేర్ల సంపత్ గౌడ్, ముద్రవేణి కుమార్, పొగాకుల శ్రీకాంత్, కాశవేణి ఓదెలు, చకిలం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతన పంచాయతీ పాలకవర్గానికి ఘన సన్మానం



అక్షరవిజేత,రాయికోడ్:సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన రాయికోడ్ లో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ నూతన సర్పంచ్ బాలమొళ్ల రాధతుకారాం,ఉపసర్పంచ్ రాగిచెట్టుకింది శివకుమార్,వార్డ్ సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది,ఈ సందర్భంగా సర్పంచ్ బాలమొళ్ల రాధ తుకారాం మాట్లాడుతూ గ్రామప్రజలు నా మీద నమ్మకం తో నన్ను అధిక మెజారిటీతో గెలిపించారు కావున గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తూ గ్రామాభివృద్ధి కొరకు కృషి చేస్తూ నమ్మకాన్ని నిలబెడతానని తెలిపారు

# ‘నామినేటెడ్’ పోస్ట్‌ల జాతర

**భర్తీ కానున్న కీలక పోస్టులు ఇవే..**

రాష్ట్ర స్థాయిలో చక్రం తిప్పే కీలక కార్పొరేషన్లతో పాటు జిల్లా స్థాయి కమిటీలను కూడా ఈ దఫా భర్తీ చేయనున్నారు.రాష్ట్ర స్థాయి కార్పొరేషన్లు లో సివిల్ సప్లైస్, ఆర్టీసీ, హౌసింగ్ బోర్డ్, పారిశ్రామికాభివృద్ధి సంస్థ , పర్యాటక అభివృద్ధి సంస్థ వంటి కీలక పదవులు.దేవాలయ కమిటీలో భాగంగా యాదాద్రి, వేములవాడ వంటి ప్రముఖ ఆలయాల ట్రస్ట్ బోర్డుల నియామకం.జిల్లా స్థాయిలో గ్రంథాలయ సంస్థలు, మార్కెట్ కమిటీలు మరియు డీసీసీబీ పాలక మండళ్లు వంటి పదవులు దక్కనున్నాయి.

**సామాజిక సమీకరణాలే ప్రామాణికం**

ఈ నియామకాల్లో కేవలం విధేయతకే కాకుండా సామాజిక సమీకరణాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీ వర్గాలకు సముచిత స్థానం కల్పించడం ద్వారా రాబోయే ఎంపీటీసీ , జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో మైలేజ్ పొందాలనేది వ్యూహం. మహిళా కోటాకు కూడా పెద్దపీట వేయనున్నట్లు సమాచారం.పార్టీ కోసం క్షేత్రస్థాయిలో పనిచేసిన వారికి గుర్తింపు దక్కే సమయం వచ్చింది. ఇది కేవలం పదవుల పంపిణీ మాత్రమే కాదు, ప్రజలకు సేవ చేసే బాధ్యతను అప్పగించడం కూడా అని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

**ఆశావాహుల్లో పెరిగిన ఉత్కంఠ**

ఏడాది ముగుస్తున్న తరుణంలో జిల్లాల వారీగా జాబితాలు ఇప్పటికే సిద్ధమైనట్లు ప్రచారం జరుగుతోంది. గాంధీ భవన్ నుంచి ప్రగతి భవన్ వరకు అభ్యర్థుల పైరవీలు, సిఫార్సుల హోరు పెరిగింది. ఎవరికి ఏ పదవి దక్కుతుందో అన్న ఉత్కంఠ పార్టీ వర్గాల్లో నెలకొంది. మొత్తానికి ఈ నూతన సంవత్సరం తెలంగాణలో రాజకీయ నియామకాలతో సందడిగా గడవనుంది.



# ప్రజల దాహార్తిని తీర్చేందుకు బోరును వేయించిన సర్పంచ్

అక్షరవిజేత,రాయికోడ్:పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మరియు ప్రజల దాహార్తిని తీర్చేందుకు గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ఆలోచనతో సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం ఇటికేపల్లి గ్రామంలో సర్పంచ్ తమ్మలి రాజు బోరును వేయించి ఆదివారం ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు,గ్రామస్తులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ తమ్మలి రాజు మాట్లాడుతూఅందరికి అందుబాటులో ఉంటూ గ్రామంలో ఏ సమస్య ఉన్న మా దృష్టికి వచ్చిన వెంటనే అందరి సమన్వయంతో పరిష్కరిస్తానని తెలిపారు.

# మాసాయిపేట లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆవుల రాజిరెడ్డి



అక్షర విజేత మాసాయిపేటమెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో ఆదివారం రోజున మైనార్టీ కి చెందిన నిరుపేద కుటుంబాన్ని ఇల్లు గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా రావడం జరిగింది. నర్సాపూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ మాసాయిపేట గ్రామంలో 49 మంది నిరుపేదలకు ఇందిరామ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరికి నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వంలో రేషన్ కార్డు మంజూరు చేశామని ఆయన గుర్తు చేశారు. ఇంకా అర్హులైన వారికి రెండవ విడతలో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాసాయిపేట గ్రామ సర్పంచ్ వీరన్న గారి కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ పసుల వెంకటేశం, మాసాయిపేట మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ సొసైటీ పిఏసిఎస్ డైరెక్టర్ ఉదండపురం నర్సింలు, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పౌల్ట్రీ ఫార్మ్ లో కూలీ మహిళాపై సూపర్వైజర్ అత్యాచారం.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో పౌల్ట్రీ ఫార్మ్ లో కూలీగా పనిచేసే మహిళాపై సూపర్వైజర్ అత్యాచారం చేశాడు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం తమ్మలోని కూడా గ్రామంలోని పౌల్ట్రీ ఫామ్‌లో సూపర్‌వైజర్ గా పనిచేసే వ్యక్తి ఫామ్‌కు వచ్చి, ఆదే పౌల్ట్రీ ఫార్మ్ లో కూలీగా పనిచేసే మహిళాపై బలవంతంగా అత్యాచారం చేసినడని బాధిత మహిళా ఫిర్యాదు మేరకు యాచారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యాచారం ఎస్ హెచ్ ఓ నందీశ్వర్ రెడ్డి తెలిపారు.



# గోంగుపల్లి శ్రీపాల్ ఆధ్వర్యంలో తంగడపల్లి శివాలయంలో అభిషేకంఅన్నదానం

**- శివాలయంలో విశేష అభిషేకం, భక్తులకు బిక్షఅన్నదానం**

**- గ్రామ పెద్దలు, యువత, భక్తుల పాల్గొనడంతో కార్యక్రమం ఘన విజయం**

అక్షర విజేత, చేవెళ్లచేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలోని ప్రసిద్ధ శివాలయంలో (ఆదివారం) భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. జర్నలిస్ట్ గుంగుపల్లి శ్రీపాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు అత్యంత భక్తి భావంతో జరిగాయి.ఈ సందర్భంగా శివాలయంలో స్వామివారికి విశేష అభిషేకం నిర్వహించగా, ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ బిక్ష ఏర్పాటు చేశారు. అలాగే గ్రామ యువతను దృష్టిలో ఉంచుకుని అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో భక్తి భావనతో పాటు సేవా దృక్పథం మరింత బలపడుతుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామంలో ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు గుంగుపల్లి శ్రీపాల్ వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా



కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ముందుండడం నా బాధ్యత. భగవంతుడి ఆశీస్సులతో భవిష్యత్తులో కూడా మరిన్ని అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తాను. గ్రామంలో ఆధ్యాత్మికతతో పాటు మానవత్వం పెరగాలన్నదే నా లక్ష్యం అని అన్నారు.ఈ పవిత్ర కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ ప్రజల సమిష్టి సహకారంతో ఈ కార్యక్రమంలో గ్రామ చిన్నలు గ్రామ పెద్దలు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

# 5 వ వార్డ్ వాస్తవ్యుల మృతుల కుటుంబాలకి నిత్యావసర సరుకులు అందించిన చల్ల అనూష్

అక్షర విజేత చొప్పదండి:



చొప్పదండి పట్టణ కేంద్రానికి చెందిన 5 వ వార్డు వాస్తవ్యులు పెద్దెల్లి సుధీర్ ,మల్లారపు నారాయణ అనే వ్యక్తులు ఇటీవల మృతి చెందడం జరిగింది. చల్ల అనూష్ వారికి నిత్యావసర సరుకులు అందజేయడం తో పాటు వారికి అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు మాట ఇవ్వడం జరిగింది.గణేష్,రమేష్,సాగర్,శ్రీకర్,అనిల్,అంజయ్య,స్వామి,గంగయ్యా,నరేష్ , సంపత్ లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# శంబిపూర్ ఎమ్మెల్సీ రాజుకుజన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్



అక్షర విజేత గజ్వేల్:సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ లు రంగారెడ్డి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు జన్మదిన సందర్బంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ సాయిని మహేష్ మాజీ సర్పంచ్ భాస్కర్ నాయకులు లక్ష్మణ్ యాదవ్, కరుణాకర్ రెడ్డి, వెంకటేష్,శామ్ కుమార్, శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పడి పూజ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి

అక్షర విజేత, పెద్ద శంకరంపేట్: పెద్ద శంకరంపేట్ మండలం గ్రామ ఆప్తులు గురు స్వామి రామచందర్ పంతులు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడిపూజ ఇరుముడి పూజ లో పాల్గొని ఆశీస్సులు పొందిన శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు వారు మాట్లాడుతూ నారాయణఖేడ్ ప్రాంత ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అయ్యప్ప స్వామి వారి చల్లని ఆశీస్సులు అందరిపైనా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మురళి పంతులు. ఆర్ఎన్ సంతోష్ . సుభష్ గౌడ్. నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పిఆర్టియు రంగారెడ్డి జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-2026 నూతన సంవత్సరం పిఆర్టియు రంగారెడ్డి జిల్లా, 27 మండలాల క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయంలో తేదీ ఆదివారం ఉదయం 8:00 గంటలకు జరింగింది. ఈ క్యాలెండర్ లను బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బుడిద రామ్‌రెడ్డి స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్సీ పాల్ రెడ్డి, బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి, తెలంగాణ రాష్ట్ర పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బుడిద రాంరెడ్డి మాట్లాడుతూ... తాను ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన వివిధ కార్యకలాపాలు, పాఠశాల భవనం, మెరిట్ అవార్డులు, క్రీడలు, గ్రీన్ బోర్డులు, స్టేజ్ షెడ్లు, వాటర్ బాటిళ్లు, స్పోర్ట్స్ డ్రెస్, స్పోర్ట్స్ షూస్, (ఎస్ఎస్సీ అన్నీ ఒకే పుస్తకంలో) మొదలైనవి. తెలియచేయడం జరిగినది. టిఆర్టియు ఎమ్మెల్సీ, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు తదితరులు బి.రాంరెడ్డి చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించడం, రాంరెడ్డి ని ఘనముగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భిక్షం గౌడ్, మాజీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, పత్రికా సంపాదకులు జగన్ మోహన్ గుప్త, రంగారెడ్డి జిల్లా పిఆర్టియు అధ్యక్షులు మహేందర్రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, గౌరవ అధ్యక్షుడు రాఘవేందర్, ఇతర రాష్ట్ర సభ్యులు, జిల్లా సభ్యులు, 27 మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, 350 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఫామ్ హౌస్ ముట్టడి.

**-మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి. సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు తూముకుంట ఆంక్షరెడ్డి,**

అక్షర విజేత గజ్వేల్: గజ్వేల్ ఎమ్మెల్యే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీకి వెళ్లకుండా, గజ్వేల్ నియోజకవర్గ ప్రాంత సమస్యలను పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, జిల్లా అధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డి, 400 మంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలోని కేసీఆర్ ఫామ్ హౌస్ గేట్ ముందు రెడ్ కార్పెట్ పరిచి, పూలు చల్లి గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ మాకొద్దు అంటూ నిరసన తెలిపి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ వెళ్లడం లేదని గజ్వేల్ ప్రాంత సమస్యలను పట్టించుకోవడంలేదని ఏనాడు గజ్వేల్ కి వచ్చి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నది లేదని అందుకే 400 మంది నాయకులు కార్యకర్తలతో కేసీఆర్ ఫామ్ హౌస్ ని ముట్టడించామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి గజ్వేల్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్న ప్రాంత సమస్యలు చెప్పే వారే లేరని ముంపు గ్రామాల ప్యాకేజీలు గజ్వేల్ ప్రాంత సమస్యలపై అసెంబ్లీకి వెళ్లి చర్చించాలని తెలిపారు. ఇప్పుడు జరుగుతున్న శీతాకాల అసెంబ్లీ సమావేశాలలో పాల్గొంటానని ప్రాంత సమస్యల గురించి మాట్లాడతానని కేసీఆర్ ఇచ్చిన హామీ మీరకే ఆందోళన విరమించామని వారు తెలిపారు. కెసిఆర్ అసెంబ్లీకి వెళ్లకుంటే దొర గడీలను పగులగొట్టి కెసిఆర్ రాజీనామా చేసేవరకు ఆందోళన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బబ్బూరి మల్లేష్ గౌడ్, మర్కూక్ మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, ,చేబర్తి సర్పంచ్ ర్యాకం యాదగిరి, దామరకుంట సర్పంచ్, పత్తి నర్సింలు, ఇప్పలగూడెం సర్పంచ్ నాగిరెడ్డి, పాతూరు మాజీ సర్పంచ్ అరుణ, నర్సింలు, వరదరాజపూర్ సర్పంచ్ కిష్టయ్య,తీగుల్ మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు,కాంగ్రెస్ నాయకులు ,గోవర్ధన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల మధ్య ఇంటూరి సందీప్ పుట్టినరోజు వేడుకలు





కందుకూరు,
కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చిన్న కుమారుడు సందీప్ తన పుట్టినరోజు వేడుకలను, కందుకూరు పట్టణంలోని స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల పాఠశాలలో ఆదివారం జరుపుకున్నారు. బంధువులు, మిత్రులు, సన్నిహితులతో కలిసి పాఠశాలలో కేక్ కట్ చేసి, దివ్యాంగ విద్యార్థులకు తినిపించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సుబ్బారెడ్డి సహా సిబ్బంది, వార్డు నాయకులు సందీప్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు సందీప్ ఉచితంగా నోటు పుస్తకాలు, పెన్నులు అందించారు. సాయంత్రం విద్యార్థులందరికీ భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య, కుమారుడు అవినాష్, గుర్రం రాజ్యలక్ష్మ,పార్టీ నాయకులు నల్లూరి సూర్యనారాయణ, ముప్పవరపు వేణు, గుమ్మ శివ మచ్చ మనోహర్ చల్లా మహేంద్ర, చుంచు వేణు కొండలరావు అత్తంటి శివకృష్ణ నాదెండ్ల మధు, కొండల్, లక్ష్మణరావు, చక్క కేశవ, బద్దిపూడి శికామణి పాల్గొన్నారు



# మహాన్యూస్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు,
మహా న్యూస్ ఛానల్ ముద్రించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం సాయంత్రం టిడిపి కార్యాలయంలో ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా మహా న్యూస్ యాజమాన్యం, సిబ్బంది, ప్రేక్షకులకు ఎమ్మెల్యే నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.
కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, బెజవాడ ప్రసాద్, షేక్ మున్నా, ఉన్నం వీరాస్వామి, పొడపాటి సుధాకర్, ముప్పవరపు వేణు, గొంది నర్సింగరావు, సవిడి బోయిన వెంకటకృష్ణ, మహా న్యూస్ రిపోర్టర్ కొంగల నాగరాజు, సూర్య దినపత్రిక డివిజన్ ఇంచార్జ్ షేక్ గౌస్, 10 టీవీ రిపోర్టర్ మాధవ తదితరులు పాల్గొన్నారు.



# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా

నాగల్ గిద్ద)నాగల్ గిద్ధ మండల పరిధిలోని శేరి దామర్ గిద్ధ గ్రామ మండల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణపతి చౌహన్ అధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి ఘనంగా జరిగింది. సావిత్రిబాయి జయంతి వేడుకలు సందర్భంగా పాఠశాలలో బోధిస్తున్న మహిళా ఉపాధ్యాయరాలైన వేంకట లక్ష్మి,శ్వేత, శశికళకు శాలువాతో ఘనంగా సన్మానం చేసిన గ్రామ సర్పంచ్ మల్గే రాజు, మాజీ ఎంపీటీసీ తాజా ఉప సర్పంచ్ శేరికర్ పండరి నాథ్ ప్రధానోపాధ్యాయులు గణపతి చౌహన్ మాట్లాడుతూ అడబిడ్డలకు విద్యా ప్రదాత మహిళా చైతన్య స్పూర్తిస్త్రీల హక్కులకై పోరాడిన అదర్శమూర్తి,సామాజిక రుగ్మతలపైసాంఘిక దూరాచారాల నిర్మూలనకు పోరాడిన ధీరవనిత తొలి మహిళా ఉపాధ్యాయురాలు,సంఘసంస్కర్తవిద్యావతి కవయిత్రి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆ మహామహురాలికి ఇవే మా నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, లక్ష్మణ్, నర్సిములు, మండల్ కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ రఫీ, లాలూ ముదిరాజ్, అనిల్ తదితరులు పాల్గొని సావిత్రిబాయి జయంతి సందర్భంగా ఆ మహనీయురళి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించినారు.

# 195 వ సావిత్రి భాయి ఫూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు

పుల్కల్ (ప్రతినిధి) సావిత్రి భాయ్ ఫూలే 195వ జయంతిని పురస్కరించుకొని ఉస్మానియాయూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో..జైభారత్ సామాజిక విప్లవ రణభేరి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఖదిజ్ఞాసి డా. ముప్పారం ప్రకాశం పాల్గొన్నారు. దేశంలో రాష్ట్రంలో మహనీయుల ఆశయాలు ఆలోచనలు తిరోగమానంగా అవుతుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. సావిత్రి భాయ్ ఫూలే ఆలోచన ముందుకు తీసుకుళ్తున్న యూనివర్సిటీ విద్యార్థి నాయకులను అభినందించారు... యూనివర్సిటీ కేంద్రంగా మహనీయులు ఆశయాల సాధనకై హక్కుల ఉద్యమం నిర్మించాలని.. అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఎఫ్ ఎల్ యు యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీనివాస్ మరియు ఆర్ట్స్ కళాశాల ప్రొఫెసర్, జైభారత్ తెలంగాణ ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి గణేష్ గల్లా, డి బి ఎస్ ఏ రాష్ట్ర కోఆర్డినేటర్ దర్శన్, ఎస్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వేదాంత్ మౌర్య, వివిధ విద్యార్థి ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.



# ఆర్.వి అభినందించిన ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, కందుకూరు నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం ఎన్నికల్లో ఈరోజు బ్రాహ్మణ సంఘం అధ్యక్షలుగా రావులకొల్లు వెంకటేశ్వర్లు (=ఎ)ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆర్ వి ని ఘనంగా సన్మానించి అభినందించారు. ఎమ్మెల్యే కుమారుడు సందీప్ కు ఆర్ వి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని, అదేవిధంగా బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానీ ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు మంచిరాజు మురళీమోహన్, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## మురుగు కాల్వను పరిశీలించిన ఏఈ

రాయికోడ్ 03 డిసెంబర్)సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో కాలువలు సరిగ్గా లేక చాలరోజులుగా దుర్గంధం వెదజల్లుతూ ప్రధాన రహదారిపై నుండి మురుగు నీరు పారుతుండడంతో వాహనదారులు, దుకాణాదారులు, ఇంటి యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో గ్రామ సర్పంచ్ బలమ్మోళ్ల రాధాతుకారం,పంచాయతీ కార్యదర్శి శివశంకర్ తో కలిసి శనివారం అసిస్టెంట్ ఇంజనీరింగ్ (ఏఈ) దేవయ్య కాలువను పరిశీలించారు,ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ మురుగు నీరు రోడ్డుపైకి రాకుండా చర్యలు చేపడతామని అలాగే గ్రామంలో ఎక్కడైనా ఇలాంటి సమస్యలు ఉంటే సర్పంచ్ కు,పంచాయతీ కార్యదర్శికి తెలియజేయాలని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# విద్యుత్ చార్జీల తగ్గింపుపై ఎమ్మెల్యే ఇంటూరి హర్షం



కందుకూరు,
రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ప్రజలపై విద్యుత్ చార్జీల భారం పడకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకోవడం పట్ల కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. అందుకు సంబంధించి ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 2014 – 19 మధ్య కాలానికి సంబంధించి 4,498 కోట్ల ట్రూ అప్ చార్జీలను వసూలు చేయాలంటూ, ఏపీ ఆర్ సి ఇటీవల కూటమి ప్రభుత్వానికి లేఖ రాసిందన్నారు. అయితే ఆచార్జీల భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించారని ఎమ్మెల్యే తెలిపారు. ట్రూ డౌన్ అమలు ద్వారా విద్యుత్ చార్జీల్లో యూనిట్ కు 13 పైసలు తగ్గించారని చెప్పారు. గత జగన్మోహన్ రెడ్డి పాలనలో విద్యుత్ రంగాన్ని ఆదాయ వనరుగా మార్చుకొని 1.29 లక్షల కోట్లు అప్పులు మిగిల్చారని, ఐదేళ్ల అరాచక పాలనలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి దాదాపు 32 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విమర్శించారు. కమిషన్లకు కక్కుర్తి పడి విద్యుత్ కొనుగోలు చేసి జేబులు నింపుకున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గాడిలో పెట్టారని ఎమ్మెల్యే తెలిపారు. అధికారం చేపట్టిన వెంటనే విద్యుత్ చార్జీలు పెంచేది లేదని హామీ ఇచ్చారన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఆక్వా రైతులకు యూనిట్ కు 3.5 రూపాయలు వసూలు చేస్తే, తమ ప్రభుత్వం దాన్ని 1.5 రూపాయలకు తగ్గించిందని చెప్పారు. అలాగే జగన్ పాలనలో 5.19 రూపాయలకు విద్యుత్ కొనుగోలు చేస్తే, కూటమి ప్రభుత్వం 4.70 రూపాయలకి కొనుగోలు చేస్తుందని చెప్పారు. అంతేకాకుండా రాష్ట్రంలో సోలార్ పవన విద్యుత్ ఏర్పాటే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, సోలార్ పవర్ ను ప్రోత్సహించేందుకు రాయితీలు కూడా కూటమి ప్రభుత్వం కల్పిస్తోందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు.

## ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపిన మహిళా కమిటీ



కందుకూరు
కందుకూరు నియోజకవర్గ ప్రజల కంటి వెలుగు కోసం ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, పేద ప్రజల పట్ల తమకున్న సేవా నిరతిని చాటుకున్న శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి మా మహిళా కమిటీ తరఫున హృదయపూర్వక అభినందనలు. ఇటువంటి మరెన్నో ప్రజాహిత కార్యక్రమాలు మీ ద్వారా జరగాలని కోరుకుంటున్నాము.
?అలాగే, సేవా పథంలో నడుస్తూ అందరి మన్ననలు పొందుతున్న యువ నాయకులు ఇంటూరి సందీప్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీరు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా ఆకాంక్షస్తున్నాము. ఈ వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రజలందరికీ మరోసారి ధన్యవాదాలు తెలిపారు.




# ఉగ్రనరసింహారెడ్డి ప్రమాణ స్వీకారంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





ఒంగోలు,
ఒంగోలు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవం శనివారం రాత్రి ఒంగోలులో జరిగింది. జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి , సాంఘిక సంక్షమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి , జిల్లాలోని సహచర శాసనసభ్యులు, పార్టీ సీనియర్5 నాయకులతో కలిసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. కందుకూరు చేసిన నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపిన



ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి, ఇతర నాయకులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీకి ప్రకాశం జిల్లా పట్టుకొమ్మ లాంటిదని, ఉగ్రనరసింహారెడ్డి సారథ్యంలో పార్టీ మరింత



బలోపేతమై, 2029 ఎన్నికల్లో జిల్లాలోని అన్ని స్థానాల్లోనూ విజయకేతనం ఎగురవేస్తుందని నాగేశ్వరరావు అన్నారు. ఉగ్ర నరసింహారెడ్డితో పాటు పార్లమెంటరీ కమిటీ సభ్యులందరికీ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలియజేశారు.